COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం: విజయవాడ,

తేది : 17.03.2016

# అంగన్‌వాడీలకు రేషన్ కార్డులు కొనసాగించాలి

అంగన్‌వాడీ వర్కర్లను, హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా పేర్కొంటూ వారికి తెల్ల రేషన్ కార్డులను రద్దు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనను భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు జీతాలు పెంచమని కోరితే పెడచెవిన పెట్టిన ప్రభుత్వం వీరి రేషన్ కార్డులను రద్దు నిర్ణయాన్ని ప్రకటించింది. నెలకు 4-7 వేలు వేతనాలు పొందే వారిని ప్రభుత్వ ఉద్యోగులంటూ వీరు తెల్లరేషన్ కార్డులకి అనర్హులని, కార్డులు రద్దు చేయడానికి నోటీసులు జారీ చేశారు. వాస్తవానికి ఇప్పుడున్న ధరలల్లో పొందే వేతనాలు అనాధ వేతనాలే. ఈ నేపథ్యంలో వారి కుటుంబాలకు ఆధారంగా వున్న తెల్లరేషన్ కార్డులు తొలగించచడమంటే ఇంతకంటే ప్రజా వ్యతిరేక చర్య మరొకటి ఉండదు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల రాష్ట్రంలో 1,04,377 అంగన్‌వాడీ కుటుంబాలు తెల్లరేషన్ కార్డులు కోల్పోతారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు తెల్లరేషన్ కార్డులు తొలగించాలనే ఆలోచనను విరమించుకోవాలని సిపియం డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి